# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం15 సెప్టెంబర్2024

Digital Edition


## మార్పుపైపవన్‌కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్



అండమాన్ నికోబార్ దీవుల పేరు మార్పు అంశంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఇన్నాళ్లకు ఇంగ్లిష్ పేరు నుంచి విముక్తి కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్చిన సంగతి తెలిసిందే.కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్రప్రభుత్వం మార్చడం సంతోమని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్లో పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.

## నిమజ్జనం రోజు 25వేల మంది పోలీసులు బందోబస్తు

ప్రజా గొంతుక డెస్క్



సెప్టెంబర్ 17వ తేదీన గణేష్ నిమజ్జనం కోసం హైదరాబాద్లో రూట్ ఇన్స్పెక్షన్ చేస్తున్నామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. అన్ని శాఖల అధికారులు, హై లెవెల్ కమిటీ అంత కలిసి నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, బాలాపూర్ రూట్ ఇన్స్పెక్షన్ చేస్తున్నాం.. ఇదొక్కటి కాదు చిన్న చిన్నవి నిమజ్జనానికి వెళ్లేలా జోనల్ కమిషనర్ లు అన్ని పరిశీలిస్తున్నారమన్నారు. జిహెచ్ఎంసి కలెక్టర్ రోడ్డు రిపైర్స్, రోడ్డుగా అడ్డంగా ఉన్న చెట్లు, వైర్లు తొలిగించారని, నిమజ్జనాల కోసం మండప నిర్వాహకుల కోరిక మేరకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నాం.. పెండింగ్ పనులు అన్ని ఇవ్వల పూర్తవుతాయన్నారు సీపీ ఆనంద్.అంతేకాకుండా..'నిమజ్జనం రోజు 25వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారు.. 15వేలు సిటీ పోలీసులు, 10వేల మంది డిజిపి,జిల్లాలనుండి పోలీసులు వస్తున్నారు.. హుస్సేన్ సాగర్ వైపు వస్తున్న ట్రైకమిషనరేట్ పరిధిలోని విగ్రహాలు ప్రశాంతంగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నాం.. హుస్సేన్ సాగర్ వద్ద ఘనంగా నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేసాం.. రోజురోజుకు నిమజ్జనాల రద్దీ పెరుగుతుంది.. రద్దీకి అనుగుణంగా క్రెయిన్, వెహికిల్స్ ఏర్పాటు చేసాం%"%. ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జనం 1.30లోపు అవుతుంది.. ఉదయం 6న్నార గంటలకే పూజలు అన్ని పూర్తి చేసుకొని తరలిస్తాం అన్నారు. మండప నిర్వాహకులు రాత్రి అన్ని పూర్తిచేసుకుని ఉదయాన్నే ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం కోసం తరలిస్తారు.. 70 అడుగుల విగ్రహము 6న్నార గంటలకు క్రెయిన్ పైకి తరలించనున్నారు.. పోలీసులు, జిహెచ్ఎంసి, రెవిన్యూ అధికారులు సమన్వయంతో కష్టపడి ఖైరతాబాద్ గణేషుడి నిమజ్జనం త్వరగా అయ్యేలా చేస్తారు.. పబ్లిక్ గార్డెన్ లో ప్రభుత్వం పరంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సీఎం నేతృత్వంలో జరగనుంది.. బిజెపి ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో జరగనుంది.. సౌత్ జోన్ లో ఎంఐఎం ఆధ్వర్యంలో పెద్ద ర్యాలీ ఉండనుంది.. కార్యక్రమలు, ర్యాలీలు, నిమజ్జనాల కోసం బందోబస్తు ఏర్పాటు చేసాం.. ప్రశాంతంగా ముగుస్తాయని భావిస్తున్నాం..' అని సీపీ ఆనంద్ తెలిపారు.

## గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు

ప్రజా గొంతుక డెస్క్



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో ఈ రోజు సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ వినోద్ పాల్గొని, గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల గురించి చర్చించారు.

## మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు

ప్రజా గొంతుక డెస్క్

రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీరేని రుణాలను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






తెలియజేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి సభలో మాట్లాడుతూ... ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. మహిళలను మహారాణులుగా చేసేందుకు మహిళా సంఘాలచే సోలార్ పవర్ ప్లాంట్ లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో ఉత్పత్తి అయిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి అదనపు ఆదాయం చేకూరుస్తుందన్నారు.ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ప్రతినెలా ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల కరెంటుకు జీరో బిల్లు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిపాక రిజర్వాయర్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామన్నారు. రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కు పదివేల కోట్ల రూపాయలను త్వరలోనే మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

ప్రజా గొంతుక డెస్క్



సచివాలయంలో ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ జరగనుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇందులో చర్చించనున్నారు. రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వం సాయంపై సమావేశంలో ప్రస్తావించనున్నారు. హైడ్రా పని విధానం-దీని చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం, బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీల ఏర్పాటు, రుణమాఫీ, రైతుభరోసాపై చర్చించే అవకాశం ఉంది.

## భక్తులకు ఉచిత ఆహారం ఏర్పాట్లు

ప్రజా గొంతుక డెస్క్



గణేష్ నిమజ్జనానికి జిహెచ్ఎంసి తరఫునఅన్ని ఏర్పాట్లు చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి చెప్పారు. ఈ విషయమై ఆమె మీడియాతో మాట్లాడారు'17,18,19 తేదీల్లో మూడు రోజులపాటు 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది పనిచేస్తారు. శానిటేషన్ సిబ్బంది, ట్యాంక్ బండ్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశాం.నిమజ్జనానికి వచ్చే భక్తుల కోసం ట్యాంక్బండ్, సరూర్నగర్లలో మంచినీళ్లు, ఆహారం ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే రోడ్లు రిపేర్ చేశాం.స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశాం. అన్ని మేజర్ చెరువుల వద్ద క్రేన్లు ఉంచాం.జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చిన్న చిన్న చెరువుల వద్ద బేబీ పాండ్స్ ను ఏర్పాటు చేశాం. కాలనీలలో ఏర్పాటు చేసే చిన్న విగ్రహాలు అక్కడే నిమజ్జనం చేస్తారు. గణేష్ నిమజ్జనానికి జోనల్ కమిషనర్లతో పాటు పోలీసులు పనిచేస్తారు'అని అమ్రపాలి తెలిపారు.

# ఉషగౌని శ్యామల శంకర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి వద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ అధ్యక్షులు ఉషగౌని శంకర్ గౌడ్ శైలజ దంపతులు, వారి కుమారుడు నందకిషోర్ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వినాయకునికి వేద పండితులైన శాస్త్రుల శ్రీ హర్ష శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉషగౌని శంకర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్నాని, అన్నారు. వినాయకుడి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు అఖిలేష్, గణేష్, భాను ప్రసాద్,బిక్షపతి,లక్ష్మణ్,వీరేష్,ప్రవీణ్ యాదవ్,సురేష్,నరేష్,నరేందర్, సతీష్ మరియు గ్రామస్తులు, గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# గురుదేవ్ విద్యాలయం లో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం నందు 14వ తేదీ జాతీయ భాష హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులతో హిందీ భాషకు సంబంధించిన ప్రాజెకక్ట్స్ తయారు చేయించి వేదికపై వారితో ప్రతి ప్రాజెక్ట్ అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి. ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ హిందీ భాష పట్ల అందరూ చక్కని అవగాహన కలిగి ఉండాలని. విద్యార్థుల ప్రదర్శన చాలా సంతోషం కలిగించిందని కొనియాడారు. హిందీ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, జి.సుధారాణి,జి.జ్యోత్స్న, సిహెచ్.మనీషా,కే.స్వరూప ను ప్రత్యేకంగా అభినందించారు. అకాడమీ కోఆర్డినేటర్ ఎంవి సుబ్రమణ్యం. విద్యార్థులను,ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు.

సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి
శివంపేట ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



సీతారాం ఏచూరి కి సిఐటియు నివాళి కమ్యూనిస్టు దిగ్గజం కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి 12న అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా శభాష్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సుగుణ ఫుడ్స్ డ్రైవర్స్%ఢ% అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు విద్యార్థి దశ నుండే ప్రజా పోరాటాల్లో రాటు దేలరని, అనంతరం కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలతో సంబంధాలు నెలకొల్పిన నాయకులు, సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని, భారత దేశంలో దోపిడి రహిత సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. లౌకికతత్వాన్ని, రాజ్యాంగాన్ని, ఫెడరలిజన్ని కాపాడడానికి జరిగిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని, చివరి శ్వాస వరకు శ్రామిక ప్రజల విముక్తి కోసం పోరాడారని అన్నారు. వారి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి. శ్రామిక ప్రజలకు, కార్మిక వర్గ పోరాటాలకు తీరనిలోటని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి యాదగిరి, మల్లగౌడ్,కోశాధికారి ఎర్ర కుమార్,భాస్కర్, శేఖర్, ప్రతాప్, రమాకాంత్, మల్లేష్, పోచయ్య, రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీని అరెస్టు చేయాలని టిఆర్ఎస్ నాయకుల డిమాండ్.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



పోలీసులను అడ్డుపెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్,ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.తాజా మాజీ శివ్వంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,రాష్ట్రంలో పోలీసులను అడ్డం పెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన అరికెపూడి గాంధీ వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త మండల పార్టీ ప్రెసిడెంట్ రమణ గౌడ్,ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాలతో దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వదిలిపెట్టి మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అక్రమ కేసు నమోదు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎద్దేవా చేశారు. న్యాయబద్ధంగా నామినేషన్ వేసిన మాజీ మంత్రి హరీష్ రావుకు పిఎసి చైర్మన్ పదవి దక్కాల్సి ఉండగా, కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీకి ఇవ్వడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలను వదిలి పెట్టమని, ఉద్యమనేత, తొలి సిఎం కేసీఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన మోసపూరిత విధానాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని సాధించిన నేతగా కెసిఆర్ కు ఉద్యమాలు కొత్త కాదని, మరింత రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వివరించారు. , మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, లక్ష్మీ నరసయ్యకొండల్ ,దశరథ ,వజ్జ హరి ,సాయి , సందీప్,అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



మెదక్ జిల్లా.చేగుంట మండలం, చందాయిపేట గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ కొండూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చేటారి మణెమ్మ కు సీఎంఆర్ఎఫ్ 60,000 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు అవుబోతు నాగరాజు, బుడ్డ రాజు, మంగలి సాయి కుమార్ ,తుమ్మ నరసింహులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ బస్ డిపో ఇంచార్జ్ లక్ష్మణ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 14



వినతి పత్రం ఈరోజు నర్సాపూర్ బస్ డిపో ఇంచార్జ్ లక్ష్మణ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది నర్సాపూర్ నుండి ఇమామ్ నగర్ సోలక్ పల్లి రాళ్లకత్వ శివానగర్ మీదుగా పటాన్చెరు వచ్చే బస్సులు పొద్దున సాయంత్రం ఒకటే ట్రిప్పు రావడంతో విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు ఇతర ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్ నర్సాపూర్ బస్ డిపో నూతనంగా ప్రారంభమై నుండి రోజుకు 17 ట్రిప్పులు బస్సులు నడపేవారు అదేవిధంగా రోజు కూ 17 ట్రిప్పులు బస్సులు నడపాలని జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి హిమనగర్ సీనియర్ నాయకుడు బిక్షపతి నర్సింలు కుమార్ బస్ డిపో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# అంత్యక్రియలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కే జి ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 14



బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని జ్యోతి నగర్ కాలనీ వాసి ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి తుఫాన్ నాయక్ గుండె నొప్పి వచ్చి బుధవారం మధ్య రాత్రి చనిపోవడం జరిగింది. అతని వయసు 24 సంవత్సరాలు చనిపోయిన వ్యక్తి అన్నయ్య దీపక్ నాయక్ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి మా తమ్ముడు గుండె నొప్పి వచ్చి చనిపోయాడు సార్ పొట్ట చేతిలో పట్టుకుని వచ్చి పని చేసుకునే వాళ్ళం సార్ మాకు ఏదైనా సాయం చేయమని కోరగా కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన మాటలు విన్న తర్వాత చలించి తన వంతుగా అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది తుఫాన్ నాయక్ కుటుంబ సభ్యులు నిజంగా ఓ దేవుడిగా మిమల్ని ఆదుకుంటున్నావు సార్ అని కృతజ్ఞతలు తెలిపారు ఆనంద్ కృష్ణారెడ్డ ఒక మనిషిగా మరో మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఆదుకోవడం నా భాధ్యతగా భావిస్తున్నాను అని ఈ సందర్భంగా వారితో అన్నారు

# పటాన్ చెరు పట్టణంలోని గణనాథులను దర్శించుకోని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 14



ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్ చెరు పట్టణంలోని గణపతులను దర్శించుకున్నారు మండపాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు యువ నాయకుడు తమ మండపాలకు వచ్చి పూజలు నిర్వహించడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు నవరాత్రుల ఉత్సవాల్లో చిన్నాపెద్దా అందరూ పాల్గొన్ని భక్తి శ్రద్ధాలతో పూజలు చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఎలాంటి విఘ్నాలు రాకుండా ప్రతి ఒక్కరూ చేపట్టే పని విజయవంతం కావాలని ఆయన మొక్కుకున్నారు

# దాతల సహకారంతో మృతుని కుటుంబానికి 60 వేల రూపాయల ఆర్థిక సాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు( ఎం) మండల కేంద్రం రాం నగర్ కాలనీ లో ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన దుంప ఎల్లయ్య ఇటీవల గత సోమవారం మృతి చెందగా వారి కుటుంబ దీన పరిస్థితిని వాట్సాప్ లో పెట్టిన సందేశాన్ని చూసి స్పందించి సహృదయులు ఇచ్చిన విరాళాలు మొత్తం 60,000 రు.ల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పినింటి మోహన్ రెడ్డి,పోతగాని మల్లేశం పైళ్ల దామోదర్ రెడ్డి,పాశం వెంకట్ రెడ్డి, యాస వెంకట్ రెడ్డి, యాస తిరుమల్ రెడ్డి, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, నల్ల చంద్రస్వామి, కోరే కనకయ్య, మాద రాంబాబు, రాచమల్ల కృష్ణ, యాస గోవర్ధన్ రెడ్డి, కోల ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ జిల్లా వైస్ చైర్మన్



ప్రజా గొంతుక/చండూరు: మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో పూలే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ దంపతులు పురోహితులు పరశురాం వశిష్టి శ్రీచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, రైతులు, పత్రిక విలేకరులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకున్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ లో సహస్ర దీపారాధన

ప్రజా గొంతుకొ న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో హ్యాండ్లూమ్ మార్కెట్ చౌటుప్పల షాపింగ్ కాంప్లెక్స్ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చౌటుప్పల మాజీ ఎంపీటీసీ గోశిక సుమతి కరుణాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కాంప్లెక్స్ మహిళా భక్తుల చేత సహస్ర దీపారాధన పలు రకాల పూలతోటి అందంగా అలంకరించి 1008 దీపాలతో గణనాథుడికి పూజలు చేయడం ఎంతో సంతోషాన్నిచ్చింది అని అన్నారు ప్రతి కుటుంబంలో నవరాత్రులు గణనాథుడికి పూజలు చేయడం వల్ల ఆ కుటుంబంలో ఆ వ్యక్తి లోపట మానసిక ధైర్యాన్ని ఆరోగ్యాన్ని అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సభ్యులు గోశిక కరుణాకర్ బద్దం లింగారెడ్డి మసరం యాదగిరి గోలి యాదగిరి మల్లేశం ములుగు లక్ష్మయ్య విష్ణు మహేందర్ సత్యనారాయణ గోశిక పాండు కోడి వనిత వసంత మమత శారద లావణ్య సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

# టేస్టింగ్ సాల్టు వల్ల భారీ ముప్పు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిషేధించబడిన వంట సరుకులు అధికంగా వాడటం తో ప్రజలు వ్యాధులకు గురి అవుతున్నారు. టేస్టింగ్ సాల్టును భారీ స్థాయిలో దిగుమతులు చేసుకుంటూ అమాయక ప్రజల ఆరోగ్యాన్ని చిదిమేస్తున్నా పట్టించుకోవాల్సిన యంత్రాంగం మాత్రం నిద్రావస్థలోనే ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వైరా, అశ్వరావుపేట నియోజక వర్గాల్లోని వైరా,కొణిజర్ల,దమ్మపేట,ముల కలపల్లి, చంద్రుగొండ,చర్ల అన్నపురెడ్డిపల్లి కిరాణా షాపుల్లో నిషేధించబడిన ఉప్పును ప్రజలకు విక్రయిస్తున్నారు. చైనా, అమెరికా, రష్యా, నెదర్లాండ్స్విజర్లాండ్, ఆస్ట్రేలియా. వంటి పలు దేశాలలో టేస్టింగ్ సాల్ట్ ను విక్రయిస్తే శిక్ష అర్హులు. చైనా సాల్ట్ ను భారతదేశంలోకి ఎగుమతి చేస్తూ ప్రజల ప్రాణా లతో చెలగాటమాడుతున్నారు. అశ్వరావు పేటలో వారానికి సుమారు 50 కేజీల టెస్టింగ్ సాల్టును వాడుతున్నారని అంచనా. అలాగే దమ్మపేట, ముల కలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి పట్టణాలలో కూడా భారీగా దిగుమతు లను చేసుకొని వివిధ శుభ కార్యాల లో వంటల్లో లో ఎక్కువగా వీటిని వినియోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వీటివల్ల క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయని డాక్టర్ల సైతం హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టెస్టింగ్ సాల్ట్ ను పూర్తిస్థాయిలో నిషేధ చర్యలు కొనసాగితేనే తప్ప ప్రజల ప్రాణాలను కాపాడే పరిస్థితి లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# లక్ష్మీ గణపతి వినాయక మండపంలో కుంకుమ పూజలు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఏడో వార్డు భరత్ నగర్ టు లో శనివారం లక్ష్మీ గణపతి వినాయక మండపంలో కుంకుమ పూజలు పురోహితుడు చైతన్య శాస్త్రి నిర్వహించినారు మతలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించినారు

# ఘనంగా హిందీ భాష దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )సెప్టెంబర్ 14 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఇల్లందు )పట్టణంలోని జేబీఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ భాష హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచయ్య శర్మ మాట్లాడుతూ ఈనెల 14న జాతీయ హిందీ భాష దినోత్సవం వల్ల ఒకరోజు ముందుగా జరిపినట్లు తెలిపారు. రెండు రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు హిందీలో వ్యాసరచన పాటలు వ్యాకృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. హిందీ భాష సరళంగా నేర్చుకోవచ్చని, అలాగే మన రాష్ట్ర రాజధానితో పాటు దేశంలోని ఏ రాష్ట్రానికి వెళ్లిన హిందీ యొక్క అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు వి వెంకటరమణ ,డి విజయ ఉపాధ్యాయులు రమేష్, గని మల్ల రాములు, కిషోర్, రామకృష్ణ, విజయభాస్కర్ రెడ్డి, నాగుల్ మీరా, లలిత, రవికుమారి ,అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం గ్యాస్ సిలిండర్ 500 రూపాయల కార్డుల పంపిణీ

కాసిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ హామీల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో ..అభయ హస్తం 500 లకే గ్యాస్ సిలిండర్..కార్డు ల పంపిణీ. చేసినారురాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీ లో భాగంగా అభయ హస్తం 500 లకే గ్యాస్ సిలిండర్ కార్డులను కాసిపేట మండలం లోని దేవాపూర్, మల్కెపల్లి మామిడిగూడెం గ్రామ పంచాయతీ లోని రేషన్ డీలర్ ల వద్ద అభయ హస్తం గ్యాస్ సిలిండర్ కార్డులను పంచాయితీ కార్యాలయాలు. రేషన్ డీలర్ ల వద్ద ఉన్నాయి అని డీలర్లు వాటిని పంపిణీ చేస్తారు అని పేర్కొన్నారురాష్ట్రం అప్పుల్లో ఉన్న కూడా పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లను అమలు చేసి చూపిస్తాము అని ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి అని మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ పంచాయతీ సెక్రటరీలు మండల.నాయకులు.కార్యకర్తలు పాల్వోన్నారు

# అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతు న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో నేతాజీ యూత్%a% విద్యానగర్ రాణి రుద్రమదేవి మరియు శాంతినగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటిఅన్న ప్రసాద్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొనడం జరిగినది. వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బండమీది మల్లేష్, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష పరమేష్, సీనియర్ పాత్రికేయులు రాఘవరెడ్డి నాయకులు మొగుదాల రమేష్, పాక చిరంజీవి, బుడుగు రమేష్, ఉడుగు మల్లేష్, డాక్టర్ శ్వేత ప్రియాంక, పోలోజు శ్రీలత,ఎం నీరజ, బొబ్బిల్ల సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# వందే భారత్ ట్రైన్ కు మంచిర్యాల్ లో హాల్టింగ్ ఇవ్వాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



వందే భారత్ రైలు మంచిర్యాల స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మంచిర్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్ కి వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా.రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, మంచిర్యాల ఆనుకుని ఉన్న పారిశ్రామిక ప్రాంతం ప్రజలు అధికారుల సౌకర్యార్థం వందే భారత్ ట్రైన్ కు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని కోరడం జరిగింది. బిజెపి నాయకులు బిజెపి రైల్వే మినిస్టర్లను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నారు వడ్డించే వాడే ఆకలి అన్నట్టు ప్రజల్ని నమ్మబలికే ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి ది మీరు విన్నపాలు చేయడం హాస్యాస్పదమని మంచిర్యాల కేంద్రాల్లో ఆనుకొని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి సంస్థ ప్రజలు అధికారులు వివిధ ప్రాంతాలకు సునయాసంగా పోయేందుకు ఈ ట్రైన్ ఉపయోగపడుతుంది. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా హాల్టింగ్ ఇవ్వాలని కోరినారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలిందర్ ఆలీ ఖాన్, జోగుల మల్లయ్య,మిట్టపల్లి శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, కుంచాల శంకరయ్య,కోడి వెంకటేశం,నాయకులు రాయమల్లు,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఆర్డీఆర్ జన్మదినం సందర్భంగా 24వ వార్డులో అన్నదాన కార్యక్రమాలు

వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

సూర్యాపేట డిసిసి ఉపాధ్యక్షులు, టూవీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య రాము యాదవ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో నెలకొల్పిన గణనాథుని విగ్రహల వద్ద శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట డిసిసి ఉపాధ్యక్షులు, టూవీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య రాము యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆ వార్డులో మూడు చోట్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ మంత్రి ఆర్డీఆర్ జన్మదినం సందర్భంగా వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్డీఆర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకులు దామన్న అని అన్నారు. వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. వార్డులో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ చెరుకు రాము, వార్డు అధ్యక్షులు నలమాల సైదులు యాదవ్, గౌరవ సలహాదారు నారాయణ చారి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆటల పోటీలో విజేతగా కస్తూరిభ గాంధీ బాలికలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం వేదికగా శుక్రవారం జరిగిన మండలం స్థాయి సజిఫ్ గేమ్స్ -2024 లొ శివంపేట కస్తూరిభ గాంధీ బాలికలు సత్తా చాటారు. అండర్-14%a%17 కబడ్డీ విభాగంలో ప్రధమ బహుమతి మరియు అండర్ -17 ఖో -ఖో విభాగంలో ప్రధమ బహుమతి సాధించి పాఠశాల కు మంచి పేరు సంపాదించి నందుకు విద్యార్థినులను పలువురు మరియు ఉపాధ్యాయులు ప్రశాంషించారు.

# సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథ ఆవిష్కరణ.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సుధా బ్యాంక్ ఆడిటోరియంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం ఆవిష్కరణ శని వారం జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ మహోత్సవ నిర్వాహకులుగా గ్రంథ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేష్ వ్యవహరించారు. సారస్వత పరిషత్ నుండి ప్రధాన కార్యదర్శి ఆచార్య జురుచున్నయ్య, పరిషత్ సభ్యులు సిల్మా నాయక్ రింగు రామ్మూర్తి హాజరయ్యారు ఈ గ్రంథంలో తమ వ్యాసాలు ప్రచురితమైన రచయితలు సుమారు 40 మంది కి ఈ వేదిక ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ప్రముఖ రచయితలు కే వి ఎల్ ,దామరాజు సూర్య కుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య ,పెరుమాళ్ళ ఆనంద్ ,సరికొండ నరసింహారాజు, డాక్టర్ రామయ్య ,పాల్గొన్నారు. రెండు సంవత్సరాల కృషితో పెద్దిరెడ్డి గణేష్ కన్వీనర్ గా డాక్టర్ కే. రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి ,షీలా అవినీతి, గొడితల వెంకటేశ్వర్లు ,కమిటీ సభ్యులుగా, వివిధ రంగాలకు చెందిన జిల్లాలోని 40 మంది రచయితల వ్యాసాలతో ఈ గ్రంథం సూర్యాపేట జిల్లా యొక్క సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించింది. ఈ గ్రంథం భావితరాలకు పరిశోధకులకు సాహితీ ప్రియులకు, చరిత్రకారులకు, కరదీపిగ్గా ఉంటుందని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు.

# తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి బాధాకరం

బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. సమ్మిరెడ్డి పార్థివదేహాన్ని జమ్మికుంటలోని వారి స్వగృహంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు.సమ్మిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కల్పించి, అండగా ఉండాలని కృష్ణారెడ్డి ప్రార్థించారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్,అప్పం మధు,మోతే స్వామి,పారిపెల్లి కొండాల్ రెడ్డి,ముప్పు మహేష్, కైలాసకోటి గణేష్, ఉడుగుల మహేందర్,ప్రవీణ్ తదితరులు వున్నారు.

# ఎంఎల్సి.కోదండరామును. ఆహ్వానించిన తెలంగాణ ఉద్యమకాను ఫోరం.

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్
హైదరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక డెస్క్



ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సభకు ఆత్మీయ.ఘన సన్మాన కార్యక్రమానికి.ఎమ్మెల్సీ కోదండరామును. ఆహ్వానించిన. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు.డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్సీ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను. కలసి ఆహ్వానించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి. టి యు ఎఫ్..టీవీ .చైర్మన్.. వెంగళ భాస్కర్.మీడియా అధికార ప్రతినిధి తాడూరు గగన్ కుమార్..రాష్ట్ర కార్యదర్శి. జానకి రెడ్డి. దయానంద్. శ్రీనివాస్ అవినాష్. తదితరులు పాల్గొన్నారు..


# మాజీ మంత్రి ఆర్డీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిల్లల మర్రి కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో పిల్లలమర్రి కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం పిల్లల మర్రి కాంగ్రెస్ నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి , జెర్రిపోతుల సందీప్ గౌడ్ ,చింత వెంకన్న, సట్టు వెంకన్న,చె ర్కుపల్లి సంజీవ,చెర్కుపల్లి బుచ్చి రాములు,కోట్ల నవీన్ గౌడ్, నహీర్,గణేష్ గౌడ్, బట్టు మహేష్, లుశ మర్యాదపూర్వకంగా కలిసి గణనాధుని ఫోటోను బహుకరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ,బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున .సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నవీన్ గుప్త.


శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 14:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతులబొగుడ గ్రామంలోని స్టాల్ వాట్స యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కావ్య పూర్ణేశ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్,బాలరాజ్,మహేష్, నవీన్, గణేష్, సంజీవ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని ప్రత్యేక కృషితో చెరువులకు మహర్దశ

సింగభూపాలెం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ. 8.50 కోట్లు మంజూరు
చింతలచెరువు ఆధునీకరణకు మరో రూ.కోటి మంజూరు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 14/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం ) కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని రెండు చెరువులకు అభివృద్ధి నిధులు మంజురైయ్యాయి. గతపాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక శిధిలమై కృంగిపోయి ప్రమాదకర పరిస్థితికి చేరిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు ప్రాజెక్టుకు అభివృద్ధికి, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని పలుమార్లు సంప్రదించి వత్తిడి చేసిఫలితంగా వెతికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబందించిన వివరాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం వెల్లడించారు. సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కట్ట అభివృద్ధితోపాటు సుందరీకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8.50 కోట్లు, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతలచెరువు ఆధునీకరణ, కట్ట అభివృద్ధికి రూ.కోటి మంజూరి లభించిందని కూనంనేని తెలిపారు. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, ఫలితంగా సింగభూపాలెం చెరువు నీటి వృధా అరికట్టడమేకాకుండా నీటి సామర్థ్యం పెరిగి చెరువు పరివాహక రైతులకు మేలుజగురుతుందని తెలిపారు. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం చింతల చెరువుతో ప్రతియేటా సమీప ప్రాంతాలకు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని కూనంనేని తెలిపారు.

# గణపతికి సహస్ర బిల్వార్చన పూజ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఇల్లందకుంట గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు సందర్భముగా 8వ రోజున ఉదయం నిత్య పూజ, పత్రులతో సహస్ర బిల్వార్చన మరియు తెలంగాణ కళాకారుల వేదిక శంకరపట్నం మండలం వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్న ప్రసాద నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థన్ అధ్యక్షుడు కాసం నగేష్,ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాసు, సెక్రెటరీ సుద్దాల శ్రీనివాసు, రేణికు%శీ%ట్ల రాజు, సూదం సత్యం, కండెం వేణు, గుడివాడ వెంకట, సతీష్, గుండా కేదారి, కొమురవెల్లి శివకుమార్, గుండా అన్వేష్, గంగిశెట్టి రవీందర్, గౌరి శెట్టి శ్రీనివాస్, గౌరిశెట్టి సాంబమూర్తి, చంద మహేందర్, మాడిశెట్టి రాంబాబు, తదితరులు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది.

# గణనాధుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చక్రహరి నాగరాజు,
మోత్కూరి సందీప్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : గణనాధుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చక్రహరి నాగరాజు , మోత్కూరి సందీప్ అన్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని 22వ వార్డు మందులవాడ, జువ్విచెట్టు సందులో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సకల విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను వార్డు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలుగురి రామ్మూర్తి, గుడిసె శేఖర్, హరీష్, రాజేష్, అనంతుల లక్ష్మి, అరుణ్, గణేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. ఇటీవల కలకత్తాలో హత్యకు గురైన వైద్య విద్యార్థినికి సంఘీభావంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దలచెరువు వద్ద వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఛాతీ సమస్యలు, మలేరియా, వైరల్ ఫీవర్ డెంగ్యూ, టైఫాయిడ్, వంటి జ్వరాలు వర్షాకాలంలో విజృంభిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇటీవలి కాలం లో హార్ట్ స్ట్రోక్ సమస్యలు ఉత్తమవుతున్నాయని సిపిఆర్ పై అవగాహన లేక ఎంతోమంది ఆకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తిని ఎలా సి పి ఆర్ చేసి ప్రాణాలు ఎలా కాపాడాలి అనే దానిపై అవగాహన కల్పించారు. గొంతులో ఏదైనా ఇరుక్కున్నట్లయితే ఉదరం కింది భాగంలో ప్రెస్ చేసినట్లయితే ఆ వ్యక్తి ని కాపాడవచ్చని అన్నారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు బి, అజయ్, పృధ్వి కళ్యాణ్, వెన్నెల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ బయ్య దయాకర్, ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, రవి, బాబి, శ్రీకాంత్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# తన జీవితాన్నే ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు ఏచూరి

**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్**

**ఏచూరి బాటలో నడుద్దాం నూతన సమాజం కోసం పాటు పడదాం**



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వలన దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత కార్మిక ఉద్యమానికి ఏచూరి మరణం తీరని లోటుని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు

స్థానిక సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ప్రాంతాల్లో ఏచూరి సంతాప సభ జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా కార్మిక వర్గ పోరాటాలకు బాసరగా నిలుస్తూ చట్టసభల్లో కార్మిక హక్కుల కోసం పని గంటల కోసం, కనీస వేతన ఒప్పందాలలో చట్టంలో ఉన్న లొసుగులను బహిర్గతం చేసి, కార్మికుల శ్రమను, గౌరవించి పనికి తగ్గ వేతన సవరణ చేయాలని పార్లమెంట్ లో గొంతెత్తి చాటిన మహనీయుడు అని అన్నారు. కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు సంపాదించారని అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా తన సమయం అంతా దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకగా రాజ్యసభలో నిలిచారని అన్నారు. నేటి వామపక్ష మేధావిగా ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపగల సామర్థ్యం ఉన్న గొప్ప కమ్యూనిస్టు నాయకుడనీ అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకం చేసి బిజెపిని ఒంటరిపాటి చేయడంలో కామ్రేడ్ ఏచూరి కీలక పాత్ర పోషించి ఈ దేశానికి లౌకిక ప్రజాస్వామ్యం యొక్క ప్రాధాన్యత ఏమిటో చట్టసభల ద్వారా తన వానిని వినిపించిన గొప్ప మేధావి దార్శినికుడు ఏచూరి అని అన్నారు. మార్క్సిస్టు మేధావిగా సిపిఎం మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని కామ్రేడ్ పొందాడని అన్నారు. దేశం ఒక మార్క్సిస్టు మేధావిని పోరాట యోధున్ని కోల్పోయిందని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలపై సమర శంఖం ఊదాలని కార్మిక పోరాటాలను పదును ఎక్కించాలని పిలుపునిచ్చిన మహోన్నత వ్యక్తి నాయకుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు వారి ఆశయ సాధన కోసం కార్మికుల హక్కుల కాపాడటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు గుగులత్ సక్రమ్, బాబురావు, భంగి లాల్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ , వి జాకబ్ , స్టాలిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు నాయకులు

# ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలపురం లో గణేష్ ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 36 వ వార్డు గోపాలపురం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాల నుండి గణేష్ ఉత్సవాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా గణనాధుని ఆశీస్సులతో మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ ల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ అన్నారు. శనివారం నాడు గణేష్ విగ్రహం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. వార్డుకు చెందిన కుంచల కొండయ్య సింగమ్మ దంపతులు, కుంచల మల్లికార్జున్, కృష్ణ , వంగాల సుధీర్ రెడ్డి, ఇందు శ్రీ లు అన్నప్రసాద దాతలుగా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు చక్రహరి నాగరాజు, వార్డు నాయకులు ఎల్గూరి రామ్మూర్తి, మోత్కూరి సందీప్, గుడిసె శేఖర్, ప్రదీప్, అజయ్, విజయ్, లక్కి, చారి, వసంత, ప్రశాంత్, కార్తీక్, యూత్ క్లబ్ మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులుగా తగరం సుభాష్ చంద్రబోస్

ప్రజా గొంతు న్యూస్ /చౌటుప్పల్



నల్లగొండ జిల్లా లోని మునుగోడు నియోజకవర్గం లో చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా పనిచేసినటువంటి తగరం సుభాష్ చంద్రబోస్ ను మునుగోడు నియోజకవర్గానికి నూతన అధ్యక్షులుగా బహుజన సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యేకుల రాజారావు నియామకం చేయడము జరిగినది. సుభాష్ చంద్రబోస్ పార్టీకి సంబంధించినటువంటి నియమాల కు కట్టుబడి పై అధికారుల యొక్క ఆదేశానుసారంగా కంకణబద్ధులై పని చేస్తారని ఆశిస్తున్నా మనీ అన్నారు సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించిన బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యేకుల రాజారావు కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని ,పార్టీ అభివృద్ధి కృషి చేస్తానన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య శిక్షణ రక్షణ తరగతులు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయము జమ్మికుంట పరిధి 14-09-2024 రోజున టీ. శ్రీనివాసులు ఎక్సైజ్ ప్రోహిబిషన్ ఇన్స్పెక్టర్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ వారి అధ్యక్షతలో కరీంనగర్ జిల్లా. జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన (54) మంది గీతా కార్మికులకు కాటమయ్య శిక్షణ కవచం శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎక్సైజ్ సి.ఐ . యం. మాదవీలత మాట్లాడుతు గీత కార్మికులు చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదము జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. మరియు శాశ్వత అంగ వైకల్యము పొందుచున్నారు. ఇటువంటి సంఘటనలు నివారించడం కోసం ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది శిక్షకులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- 2030 నాటి విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా కృషి
- పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి పూర్తి స్థాయిలో రైతుల మోటార్లకు సోలార్ పంపు సెట్ల ఏర్పాటు



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మారం మండలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ నంది మేడారం హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు.

మేడారం వద్ద 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్నెపల్లి గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూరు, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు సృష్టించిన అపోహలను పటాపంచలు చేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి ఉండే విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ దాని సాధన దిశగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాలలో దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలోని రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. రైతులకు పంటలతో పాటు విద్యుత్తు తో కూడా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ విప్ అభ్యర్థన మేరకు మేడారం గ్రామంలో పూర్తి స్థాయిలో రైతులకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు . రాష్ట్రంలోనే కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పవర్ అంశంలో దేశానికి తెలంగాణను మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకొని రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఈ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ధర్మారంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 2 నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. దశాబ్ది కాలం పైగా పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న భూసేకరణ నిధులను చెల్లించడానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ కింద అతి తక్కువ సమయంలో 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసామని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పంటల బీమా పథకం క్రింద రైతుల పక్షాన ప్రీమియం ప్రజా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించామని , సర్వే పనులు పూర్తి చేసిన తరువాత నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మండల వాగు ఎల్లంపల్లి లిఫ్ట్ సంబంధించి సబ్ స్టేషన్ నిర్మిస్తే వేల ఎకరాల నీరు పారుతుందని అందిన ప్రతిపాదనల మేరకు సబ్ స్టేషన్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మన రాష్ట్ర సీఎం, పరిశ్రమల శాఖ మంత్రి అమెరికా, కొరియా దేశాలలో పర్యటించి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో సమీకృత గురుకుల భువన నిర్మాణాన్ని త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల వెంబడి తిరిగి 18 కోట్లు సాధించడంలో ప్రభుత్వ విప్ కృషి ప్రశంసనీయమని మంత్రి తెలిపారు. టేయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా మంథని పెద్దపెల్లి ,రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలు సాగునీరు స్థిరీకరణ అవుతుందనే ఉద్దేశంతో సాగునీటి మంత్రి గారికి ప్రతిపాదనలు సమర్పించి, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిధులు కేటాయించామని, సర్వే పనులు పూర్తి చేసిన తర్వాత ప్రతిపాదనలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ చేస్తున్నామని, సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోతే వాటిని పరిష్కరించి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు చేస్తామని అన్నారు. ఎల్లంపల్లి భూ నిర్వాసితుల సమస్యల సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారం అందించే అంశంలో ఆర్డిఓ, కలెక్టర్ గారిచే నివేదిక తప్పించుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు. 800 మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మంజూరు చేసామని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూ నిర్వాసతుల సమస్య పరిష్కారం దిశగా చేగ్యాం గ్రామంలో 126 ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్ భూ నిర్వాసితుల సమస్య ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో 7 కోట్ల నిధులను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ధర్మారం మండలంలో ఐటిఐ లేదా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లి గ్రామం దగ్గర కొత్తపల్లి కాల్వ పెండింగ్ పనులు మరో 7 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పూర్తవుతాయని , దీని వల్ల దాదాపు 10 వేల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి ఆయకట్టు స్థిరీకరణ చెందుతుందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఉపముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ జహంగీర్ ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు యం డి.షానూర్ బాబా

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు మొహమ్మద్.జహంగీర్ సతీమణి అయిన యాస్మిన్ ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం జహంగీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ జహంగీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్ కుమార్ లు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకునితో ఉత్సవాలు జరపాలి

జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పర్యావరణ పరిరక్షణ కోసం



వచ్చే సంవత్సరం పట్టణంలో మట్టి వినాయకుని విగ్రహాలు పెట్టి గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట 48 వ వార్డు వాణిజ్య భవన్ వ్యాపారులు నెలకొల్పిన మట్టి వినాయక విగ్రహం వద్ద శనివారం నాడు జరిగిన అన్నదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 16 న జరిగే గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో వ్యాపారులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి కిరణ్, అజిత్, మిట్టకోల యుగంధర్, మధు మీడియా, రోహిత్, సందీప్, సృజన్, యర్రమళ్ల ప్రసాద్ కుమార్ , కుక్కడపు భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ను ఆమోదించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం




ప్రజా గొంతుక/చండూరు: డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ,అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుబండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకులు మల్ల యాదయ్య అన్నారు. శనివారం చండూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు రెండోవ రోజు ముగిసింది.ఈ సందర్భంగా అనంతరం డిప్యూటీ తహసిల్దార్ నిర్మలకు మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గాల పరిధిలో సుమారు 3.41 వేల ఎకరాల ఆయ కట్టును స్థిరీకరించారు అని అన్నారు. సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నది గాని గత ప్రభుత్వం డిపిఆర్ ను ఆమోదించలేదని, పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని దీంతో ఈ ప్రాజెక్టుల విషయంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని అన్నారు.2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు,దేవరకొండ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు,అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మా ప్రాంతాలకు సాగునీరు- త్రాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేస్తున్న న్యాయమైన పోరాటాలకు బహుజన సమాజ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపూర్ణంగా మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, నారపాక అంజి మాదిగ, బీఎస్పీ జిల్లా నాయకులు సామ్రాట్ కిరణ్, బీఎస్పీ నాంపల్లి మండల అధ్యక్షులు పూదరి ధనుంజన్, సిపిఎం చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, అన్నేపాక శంకర్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏకాలాపు అంజయ్య, గాలింక నరేష్, నవీన్, వెంకన్న, సుమన్, వెంకన్న, గాలింక శ్రీను, సోమనగొని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం

పాల్గొన్న పట్టణ సిఐ పరగంటి రవి ,కౌన్సిలర్ దేశిని రాధా సదానందం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణం లోని మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి 20వ వార్డులో వినాయక నగర్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అలాగే వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజకార్యక్రమాలను, నిర్వహించడం జరుగుతుంది అలాగే ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బొజ్జగణపయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి వినాయక సేవా సమితి నాంపల్లి ప్రకాష్, విజయగిరి నాగార్జున, రంగు ప్రవీణ్, పెండెం అవినాష్, అంబాల వినయ్, అంబాల ఆదర్శ్, బుర్ర శివ, గురజాల రవల్, అంబాల అభిలాష్, బజ్జురి మణికంఠ, రాయుళ్ల బాలకృష్ణ , రాహుల్, దేశిని సూర్య, ఐల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞం, కుంకుమార్చన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రజల సంక్షేమం, లోక కళ్యాణం కాంక్షిస్తూ రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ చందన స్కూల్ పక్కన గణేశుడి మండపం ఎదురుగా వేదమూర్తులతో, శాస్త్రోక్తంగా యజ్ఞం నిర్వహించారు. రాణి రుద్రమ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత శ్రీనివాస చారి, కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు చేపట్టిన అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ప్రారంభించారు. కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష పరమేష్, గాంధీ గ్లోబల్ రాష్ట్ర నాయకులు కేవీపీ కృష్ణారావు, ఉజ్జిని మంజుల, స్థానిక ప్రముఖులు బొంగు జంగయ్య, మోగుదాల రమేష్, బొబ్బిళ్ళ మురళి, ఉడుగు మల్లేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, సామిడి రాఘవరెడ్డి, అందోజు నాగభూషణం, డాకోజీ లక్ష్మీనారాయణ, పాక చిరంజీవి, గోశిక నరసింహ, బోరం ప్రకాశ్ రెడ్డి, పర్ని శివారెడ్డి, మాజీ సర్పంచులు భాతరాజు సత్యం, ముద్దం సుమిత్ర, సత్తయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బత్తుల శంకర్, అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంకబి సుధీర్, దాసోజు సంపూర్ణ చారిబిసంధ్య, దుర్గాప్రసాద్ సౌజన్య, విగ్రహ దాత పుట్ట సైదులు రమణ, రాణి రుద్రమ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పద్మ, రజిత, అరుణ, ఉష, రాజశ్రీ, నవ్య, ఉమ, నీరజ, సంధ్య, వాణి, సరిత, లావణ్య, పారిజాత, అమరావతి తదితరులు పాల్గొన్నారు. దయచేసి ఈ వార్తను పత్రికలో ప్రచురించగలరని మనవి

# గోశాల గోమాత షెడ్డు నిర్మాణానికై భూమి పూజ

గణపురం శ్రీ రామలింగేశ్వర స్వామి గోశాల గోమాత షెడ్డు నిర్మాణ భూమి పూజ

మూడు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఈ గోశాలకు ఎన్నారై బొయ్యిని రాఘవేందర్ రెడ్డి 62,000 విరాళం

కిరణ్ మెదసాని 20,000 రూపాయలా గో నిలయానికి రేకులు పైపులు మెటీరియల్ ఇప్పించడం జరిగింది



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర గోశాల రెండో షెడ్డు భూమి పూజ చేశారు. ఈ గోమాత షెడ్డు నిర్మాణానికి 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంటే ఎన్ఆర్ఐ బొయ్యిని రాఘవేందర్ రెడ్డి,మేధసాని కిరణ్ మెటీరియల్ షెడ్డుకు 82,000 రూపాయలతో వస్తువులు,పైపులు, రేగులు,ఇప్పించి మాకు సహకరించడం గొప్ప విశేషం అన్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు ఘనపూర్ వెంకటాయ గౌడ్,పరిగి పట్టణ బిజెపి నాయకులు వార్ల ఆంజనేయులు,వడ్ల బసప్ప చారి, బిజారం రామచంద్రయ్య,కొండ నరసింహులు,మిద్దె వెంకటయ్య, వేణుగోపాల్ గౌడ్,బిజ్జరం రాములు, చీపిరి శ్రీనివాస్,సాకలి నరసింహులు,చెన్నై నాయక్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బడంగ్పేట్ 28వ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న .ఏరియా కాలనీలలోని గణేష్ మండపాలను శనివారం కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీ సూర్ణగంటి అర్జున్. సందర్శించారు. ఈ సంధర్భంగా వినాయక ప్రతిమలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా కాలనీవాసులకు ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు, శ్రీకృష్ణ కాలనీ, జనప్రియ కాలనీ, శ్రీ నిలయ కాలనీ, సప్తగిరి కాలనీలా అసోసియేషన్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం,పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్పొరేటర్ను శాలువాలతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీలా అధ్యక్షులు , సభ్యులు, కర్ణకోట నరేష్,అమడపురం కృష్ణ గౌడ్లి,సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, అమడపురం రాజు గౌడ్, ఎన్.శ్రీనివాస్, పార్వతమ్మ, మాధవి, సతీష్, శేఖర్, గాంధీ, రవి కాంత్ రెడ్డి, మోహన్, రవీందర్ రెడ్డి, శర్మ, శివ, కిట్టు, కాటారం రాజు, సందీప్ రెడ్డి, రమణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## క్రిమిసంహారక ముందు సేవించి వ్యక్తి మృతి

వలిగొండ. సెప్టెంబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన పూర్తి వివరాలు..క్రిమిసంహాకరా. మందు. సేవించి మృతి చెందిన సంఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ. మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన రూపాని సత్తయ్య (56) హార్వెస్టర్ వాహనంపై శ్రీరాం ఫైనాన్స్ మోత్కూర్ బ్రాంచ్ లో అప్పు తీసుకున్నాడు. వరి కోతల సీజన్ లేకపోవడంతో నెలసరి వాయిదాలు బకాయి పడ్డాయి. దీంతో సంబంధిత బ్రాంచ్ ఏజెంట్లు సత్తయ్యను డబ్బులు కట్టమని వేధించి, వాహనాన్ని సీజ్ చేయడంతో మనస్థాపానికి గురై గురువారం క్రిమిసంహారక (గడ్డిమందు) సేవించాడు. ఆపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు నీమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వస్తున్నా..

పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా
కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా
ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్



హుజురాబాద్: రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్ రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు.నాలుగు జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, కేవలం లక్ష మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని మిగతా వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితునుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూడా ఇప్పించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నిటిని హైడ్రా తరహాలో తిరిగి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. తను కేవలం సేవాభావంతోనే రాజకీయాలలోకి వస్తున్నానని, 2018 లోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని, ఒకవేళ రాకపోయినా ఇండిపెండెంట్గనైనా పోటీ చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎం పర్యటన ప్రశాంతంగా పూర్తి అయిన నేపథ్యంలో అభినందనలు తెలిపిన

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ
ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి :




రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల పరిధిలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు. పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ, ఎమ్మెల్యే లు, శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. వారి పర్యటన సందర్భంగా భద్రత పరమైన ఏర్పాట్ల, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై, డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బీడీ టీం సిబ్బంది కి కాన్వాయ్ సిబ్బందికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల విస్తృత సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం త్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల పోరాట ఐక్యవేదిక చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో భూనిర్వాసితుల విస్తృత సమావేశం జి ఎం పి ఎస్ భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న బాధిత రైతుల ఆధ్వర్యంలో లింగారెడ్డిగూడెంలోని శుభం గార్డెన్ లో నిర్వాసితుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్ విండో అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతూ ప్లాట్లు ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని అదేవిధంగా ప్లాట్లు ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ రేటు ఇవ్వాలని, అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలోని భూనిర్వాసితులకు భూములు కోల్పోయిన రైతులకు భూమి ఇవ్వాలి లేదా బహిరంగ మార్కెట్ రేటు పకారము నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాల్సింది పోయి వారిని అనేక రకాల భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాబట్టి భూ నిర్వాసితులకు తగిన న్యాయం జరిగే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతగా తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

అనంతరం వలిగొండ రోడ్డు చౌరస్తాలో భూనిర్వాసితులు ధర్నా నిర్వహించారు వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని ధర్నాన్ని విరమింపజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి , రైతు నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, గుండెబోయిన వెంకటేశం గోపగోని లక్ష్మణ్ ఉష్కాగుల రమేష్ సంద గల్ల మల్లేష్ జాల వెంకటేష్,జంగయ్య, శ్రీశైలం, యాదయ్య, మైసయ్య, నరసింహ, గుండబోయిన వేణు పంకర్ల యాదయ్య,బలిక నరసింహ ఎల్లప్ప,

మారుపాక లింగం, బోరం ప్రకాష్ రెడ్డి బోగయ్య యాదయ్య మల్లేష్ నాగిల్ల వెంకటేశు రవీందర్ రెడ్డి ఉపేందర్రెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అంజయ్య గారు మరియు వందలాదిమంది భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## 4 లక్షలకు పైగా ఓటర్లతో మ్యాప్ ఓటర్ల జాబితా విడుదల...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో పంచాయతీరాజ్ ఓటర్ల మ్యాప్ జాబితా కన్ఫామ్ లిస్టులో 4 లక్షలకు పైగా ఓటర్ల మ్యాప్ చేయబడ్డారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని 269 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 2 లక్షల వేయ్యి 164 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 6 వేల 881 మహిళా ఓటర్లు, 13 మంది ఇతర ఓటర్లు, మొత్తం 4 లక్షల 8 వేల 58 మంది ఓటర్లు మ్యాప్ చేయబడి ఉన్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో నర్సింగం భరత్ కుమార్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ బహదూర్ పల్లి విలేజ్ వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా 15వ వార్డ్ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వీర హనుమాన్ యూత్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం అని అన్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు డి.కిరణ్ ముదిరాజ్, బి.కృష్ణ ,ఎన్.రాకేష్ నాయక్,బి.జాన్సన్.సంతోష్,ఏ.నవీన్,ఎస్.కె.సజీత్,ఎం.చరణ్,ఎం.శ్రీధర్,కిషోర్,డి.నరేందర్,నితిన్ రెడ్డి,ప్రవీణ్,ఎం.నవీన్,టి.నితీష్,కె.సతీష్,సచిన్,మహేష్, ఎ.వంశి,అఖిల్ నాయక్, కె.బలు,అభి,వికాస్,విజయ్, గౌతమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఘన నివాళి

పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండె పోటు తో మృతి చెందారు.. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జరిగినది.

## గుడిపాటి మధుసూదన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు( ఎం)



నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తుల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం లిమిటెడ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు డైరెక్టర్లు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి పట్టుదలతో ప్రతి కార్యకర్త పనిచేసి గెలిపించుకున్న సందర్భంగా ప్రియతమ నాయకుడు మన మంత్రివర్యులు కోమటిరెడ్డి. వెంకటరెడ్డి సమక్షంలో గెలిచిన డైరెక్టర్లు గుడిపాటి మధుసూదన్ రెడ్డి నీ ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది .ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, యూత్ నాయకులు బన్నీ మధుసూదన్ రెడ్డి గారిని శాలువతో సత్కరించడం జరిగింది మరియు నూతన చైర్మన్ గారికి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.

## బైకులు చోరీ చేస్తున్న దొంగ అరెస్ట్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్14:
జల్సాలకు అలవాటు పడి వాహనాలు చోరీ.



చేస్తున్న ఒక దొంగను పోలీసులు పట్టుకొని రిమాండ్కు తరలించారు. మెదక్ జిల్లా శివంపేట పోలీస్ స్టేషన్లో శనివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. నమ్మదగిన సమాచారంతో శివంపేట పోలీసులు మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని రూపుల తండా కు చెందిన జర్పుల మోహన్ అనే 27 సంవత్సరాల వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో చోరీ విషయం బయటపడింది, ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి నరసాపూర్ మండలం రెడ్డిపల్లికి చెందిన నరేష్ అనే యువకుడికి తక్కువ ధరకు వాహనాల అమ్ముతారని. ఎస్పీ తెలిపారు వీరు ఇరువురి నుండి 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇరువురిని రిమాండ్ తరలించినట్లు ఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు 6,10,000 ఉంటుందని అన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన డిఎస్పి వెంకటరెడ్డి, తూప్రాన్ సిఐ కృష్ణ, ఎస్సై మహిపాల్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం...

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ఎస్సారెస్పీ టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు , ఎస్ఈ ఎన్.పి.డి.సి.ఎల్ బోన నిర్మాణ పనులకు, పెద్దపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దరాతి పల్లి 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి కింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులకు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జెండా చౌరస్తా ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్ లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల చిరకాల వాంఛ పత్తిపాక తప్పనిసరిగా నిర్మిస్తామని అన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రాజెక్టు లే ఆధునిక దేవాలయాలు అనే భావించి ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మించడం వల్లే పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు.పెద్దపల్లి బైపాస్ రోడ్డు, ఓదెల మండలంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రజా ప్రభుత్వం మంజూరు చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ కోసం అవసరమైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చిందని, ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల అవసరాల కోసం మాత్రమే ఉంటుందని అన్నారు. పెద్దపల్లిలో భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకుని 30 కోట్ల రూపాయలతో 5 సబ్ స్టేషన్ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అమృత్ 2.0 , టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 50 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని 10 వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి జిల్లాలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం మంజూరు చేశామని అన్నారు.మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రతినెల మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం 400 కోట్లు ఖర్చు చేస్తుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు తీసుకొని వస్తామని, వీటిని మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని, పైలెట్ ప్రాజెక్టు కింద అక్కడ సమీపంలో మరో 12 ఎకరాల భూమి సేకరించి మహిళల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సబ్ స్టేషన్ల నిర్మాణం, అమృత్ 2.0 క్రింద 25 కోట్లతో త్రాగునీటి సరఫరా పనులు, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని, రాబోయే రోజుల్లో పనులు ప్రారంభించి చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. ఓదెల మండలానికి సంబంధించి మానేరు నది పై బ్రిడ్జి నిర్మాణం , పెద్దపల్లి బైపాస్, సుల్తానాబాద్ బైపాస్ పనులు చేసేందుకు ముఖ్యమంత్రి సూచనప్రాయంగా ఆమోదం తెలిపారని, వీటి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. యువతకు ఉపాధి అందించే దిశగా టాస్క్ రీజనల్ సెంటర్ ను పెద్దపల్లిలో ఏర్పాటు చేశామని అన్నారు.ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఈ సంవత్సరం 3500 ఇండ్లు పెద్దపల్లి నియోజకవర్గం లో మంజూరు చేయబోతున్నామని తెలిపారు. రైతు సోదరులకు 2 లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి మిగిలిన అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కచ్చితంగా చేయడం జరుగుతుందని అన్నారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని, అదేవిధంగా పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెద్దపల్లి నుంచి జమ్మికుంట పోయే రోడ్డు పొత్కపల్లి నుంచి వెళ్లే విధంగా రోడ్డు వేస్తే 14 కిలో మీటర్లు తగ్గుతుందని , ఓదెల మండలం శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు చాలా ఉపయోగపడుతుందని, ఆ బ్రిడ్జి త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల ప్రజలకు శాశ్వత సాగునీటి సమస్య పరిష్కరించేందుకు పత్తిపాక రిజర్వాయర్ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. సుల్తానాబాద్ లో మంజూరు చేసిన భూమిలో ఐటి టవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనలు సైతం పరిశీలించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకేసు అనంతరంలక్కీడ్రాద్వారా ప్లాట్లు కేటాయిస్తాం

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ పై ఆరోపణలు సరికావు
సొసైటీ సమస్యల పరిష్కారం కోసం ఏకగ్రీవ తీర్మానం సొసైటీ సభ్యులు ఆరోపించరాదని హెచ్చరిక
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, సెప్టెంబర్ 15

మంచిర్యాల జిల్లా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ
అధ్యక్షులు గడియారం శ్రీహరి టీఎన్జీవో భవనంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ..ఇటీవల కొందరు సభ్యులు హౌసింగ్ సొసైటీ పైన చేసిన నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తూ హౌసింగ్ సొసైటీ సభ్యుల అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అదేవిధంగాకలెక్టరేట్ కు వెళ్లే రహదారి మార్గంలో సుమారు 45 ప్లాట్లు రోడ్డు కింద పోయాయని ఇందులో ఇప్పటివరకు 30 మందికి సర్దుబాటు చేశామని అన్నారు. మిగతా 15 మంది కూడా సర్దుబాటు చేస్తాం, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 110 ప్లాట్లలో ప్రొసీడింగ్స్ ఉన్నవారికి సభ్యుల అందరి సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ప్లాట్స్ కేటాయిస్తామని అన్నారు. ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదని, సభ్యులు కట్టిన లక్ష రూపాయలతో లాండ్ డెవలప్మెంట్,ఎలక్ట్రిసిటీ సదుపాయం కల్పించామని అన్నారు. అదేవిదంగా గతం లో ప్లాట్ నెంబర్ 231 కుర్షిద్ కి



కేటాయించారు.ఆ ప్లాటు ప్రస్తుతం ఎగ్జిబిషన్ పెట్టిన స్థలంలో ఉన్నదని అది కోర్టు కేసులో ఉంది హౌసింగ్ సొసైటీ కి చెందిన 5.20 ఎకరాల భూమి కోర్టు కేసులో ఉన్నందున కోర్టు కేసు పూర్తయిన వెంటనే గతంలో ప్లాట్లు కేటాయించని వారందరికీ స్థలం కేటాయిస్తామని అన్నారు. కాబట్టి టీఎన్జీవో సొసైటీ సభ్యులు ఎవరు కూడా ఆరోపణలు చేయరాదని హెచ్చరించారు. సభ్యులందరూ సమిష్టిగా ఉండి సొసైటీ సమస్యలు పరిష్కారం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు మొండయ్య మాట్లాడుతూ.. కొందరు హౌసింగ్ సొసైటీ సభ్యులు సొసైటీ పై నిరాధారమైన ఆరోపణ చేసే వారిపై సంఘ బహిష్కరణ చేయడానికి కూడా తీర్మానం చేయాలని సభ్యులు ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయరాదని తెలిపారు. దేవ రాజేశ్వర్ సభ్యులు మాట్లాడుతూ.. ఐదు లక్షల రూపాయలు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వసూలు చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ఐదు లక్షల విషయంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు ఎటువంటి సంబంధం లేదని ఇల్లు నిర్మించుకునే వారు బిల్డర్ నియమ నిబంధన ప్రకారం స్క్వేర్ ఫీట్ కు 2000 ఉన్నదని ఒక్కొక్క బిల్డింగు సుమారు 1500 స్క్వేర్ ఫీట్ వరకు ఉన్నదని ప్లాట్ ఓనరు బిల్డర్ ఒప్పందాల ప్రకారం మొదటి దశ ఐదు లక్షలు అదేవిధంగా స్లాబ్ వేసే టైంలో పది లక్షలు ఇలా వివిధ దశలలో పేమెంట్ ఇచ్చారని అన్నారు. ఇందులో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు ఎటువంటి సంబంధాలు లేవని ఆరోపణలు చేసేవారు కూడా ఇంటి నిర్మాణంలో ముందుకు వచ్చి నిర్మించుకోవాలి కానీ ఇల్లు కట్టే వారి ఇండ్లు ఆపకూడదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కార్యదర్శి హబీబ్ హుస్సేన్, కోశాధికారి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు మొండయ్య, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్ సభ్యులు ఎస్కే మహమ్మద్, మురలీధర్, లక్ష్మణ్, ప్రకాష్ రావు, కిరణ్ కుమార్, ఎస్ రమేష్, డి రాజేశ్వర్, డి రాజమౌళి, డి సంపత్ కుమార్, ఆర్ ఆండాలు, జాన్ డేవిడ్, ఎం హేమలత, ఏం స్వరూప, కే నందయ్య, పి తిరుపతిరెడ్డి, జయ లక్ష్మణరావు, ఎం చంద్రశేఖర్ రెడ్డి, రామానందం, రాజారెడ్డి, లక్ష్మీనారాయణ, శంకరయ్య, ఎండి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అన్నా మెమోరియల్ పాఠశాల ముందు బీజేవైఎం నాయకుల ఆందోళన

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం అన్నా మెమోరియల్ సిబిఎస్ఇ పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపిస్తూ విద్యార్థినుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అన్న మెమోరియల్ పాఠశాల ముందు ఆందోళన నిర్వహించిన బీజేవైఎం నాయకులు దిండు భాస్కర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్. తల్లిదండ్రులు మాట్లాడుతూ స్కూల్లో కొందరు విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై మరి కొందరు విద్యార్థులను కూడా మద్యం ,సిగరెట్లు సేవించాలని ఒత్తిడి చేస్తున్నారని తమ కూతురు తమకు తెలపడంతో సీబీఎస్ఈ ప్రిన్సిపల్ కు తెలపడంతో తను పాఠశాలలో యజమాన్యం కు తెలపడంతో స్కూల్ యాజమాన్యం స్పందించకపోగ ఈ సంఘటనలో కొందరు స్కూల్ టీచర్ల పిల్లలు ఉండడంతో వారి విషయాలు బయటకు పోకుండా ఉండేందుకు తనను సస్పెండ్ చేస్తామని తెలిపారు. ఈ విషయంపై సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ సుధారాణి మేము కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. స్కూల్ యాజమాన్యంపై పోలీసులు, విద్యాశాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.బి జె వై ఎం నాయకులు మాట్లాడుతూ అన్న మెమోరియల్ పాఠశాలలో మైనర్ దశ నుండి మత్తు పదార్థాలకు బానిసలుగా ప్రోత్సహిస్తున్నారు. స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు తీసుకోవడంతో పాటు విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్య వహిస్తున్న ఈ స్కూలు గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మునగాల రాజశేఖర్ రెడ్డి బతరాజు వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి వినయ్ రెడ్డి నరేష్ ఉపాధ్యక్షులు పందుల శరత్ గౌడ్ వెలుమా వినయ్ శివ మల్లారెడ్డి పవన్ సంతోష్ ఓం శివ కంచర్ల నాగరాజ్ దూసర్ శివ సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ షుగ్రీవుడు ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిదిలోని దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీలో ఏకదంత యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన గణేశుని వద్ద శనివారం గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యూత్ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వినాయక నిమజ్జనం సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ నాయకులు పిట్ల మల్లేష్, మురళి, సంధ్య, నవీన్, మహావీర్, యూత్ అసోసియేషన్ నాయకులు శేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేశం, యూత్ సభ్యులు చౌడప్ప, అశోక్, రవి, భరత్, శంకర్, చందు, జీవన్, ఉల్లాస్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, సాయి నవదీప్ ముదిరాజ్, ఫరాన్, వంశి, అనిల్ ఉపేందర్, శశాంక్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,పలువురు జర్నలిస్ట్ లు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా గణనాథుని పూజ



ప్రజాగొంతుక న్యూస్ సెప్టెంబర్ 14, నాగారం.

కీసర మండలం, నాగారం మున్సిపల్, రాంపల్లి రెండోవ వార్డులో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రుల పురస్కరించుకొని వినాయకునికి పూజా కావడి నరసింహాశోభ, గండిపల్లి మొగులయ్య అనిత వారి దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యుల

# వినాయక మండపాలను దర్శించుకున్న...

## మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి,





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ని పలు గ్రామాలలో అన్న ప్రసాదం కార్యక్రమంలో పెగడపల్లి, పందిళ్ళ, వెన్నంపల్లి, గ్రామాలలో వినాయక మండపాలను దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి,ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి మాజీ సర్పంచ్ శ్రీను, మాజీ ఎంపిటిసి దేవన్న, యూత్ మండల అధ్యక్షుడు,నూనెటి కుమార్ యాదవ్, పెంట రవి,కూకట్ల నవీన్, గోపగాని శివ, వంశీ,లక్ష్మణ్, పోతరవేనా సంపత్, కందుల ప్రశాంత్, శ్రీ గణేష్ యూత్ సభ్యులు, తలాల మోరి యూత్ సభ్యులు వెన్నంపల్లి బజరంగ్దళ్ యూత్ సభ్యులు,పంద్దిల్ల పెద్దమ్మ యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి..



వలిగొండ సెప్టెంబర్14. ప్రజా గొంతు ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో రైతు మంగ శ్రీను పాడి ఆవు మేత మేస్తుండగా శనివారం ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.పశు వైద్య అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పంచనామ చేసి నిర్ధారణ చేశారు.ఆవు విలువ సుమారుగా ఒక లక్ష రూపాయల వరకు నష్టం, రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ తరపున సహాయం చేయాలని తోటి రైతులు వేడుకుంటున్నారు.

# సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ తీర్థం పుచ్చుకున్న 20 కుటుంబాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉన్న సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని రాజయ్య నగర్ గ్రామ0 లోని 20 ఆదివాసి గిరిజన కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ రాజయ్య నగర్ గ్రామస్తులు పార్టీలో చేరడం ఎంతో శుభ పరిణామం అని హర్షించదగ్గ విషయమని అన్నారు పార్టీ నాయకత్వాన్ని పార్టీని నమ్మి పార్టీలో చేరిన రాజయ్య నగర్ గ్రామస్తులకు విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు ప్రజల తరఫున ప్రజా సమస్యల పట్ల నిరంతరం రాజీలేని సమస్యల పోరాటాలు చేస్తూ నీతి నిజాయితీగా ప్రజల కోసం సమాజ మార్పు కోసం పనిచేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది ప్రజాపంద పార్టీ నే అని అన్నారు రాజయ్య నగర్ గ్రామస్తుల కు పార్టీ నాయకత్వం నిరంతరం అండగా ఉంటుందని ఆ గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పార్టీ నాయకత్వం కృషి చేస్తుందని అన్నారు ఆ గ్రామంలోని ప్రజలను చైతన్యవంతులని చేసే దానికి పార్టీ కృషి చేస్తుందని అన్నారు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని తద్వారా పార్టీ అభివృద్ధికి కూడా ఈ గ్రామం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల నాయకులు కొండ కౌశిక్ చెన్న0మోహన్, నరసింహ,గ్రామస్తులు రేగా ఆంధ్రయ, బాయమ్మా,జోగయ్య,రమేష్,కార్తీక్, భద్రయ్య,జములు,జోగయ్య,లక్ష్మి, జగదీష్,భీమయ్య,కాంతన్న, వీరన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఆన్ లైన్ సిస్టంను ప్రారంభించిన హైకోర్టు జడ్జి.



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :

కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాంకేతిక విభాగం ( డిజిటైజేషన్) ను రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ శనివారం జిల్లా జడ్జి బి ప్రతిమతో కలిసి ప్రారంభించారు. ఈ ఆన్లైన్ కంప్యూటర్ విధానం ద్వారా అన్ని కోర్టులలో ఉన్న కేసుల రికార్డులను వీటిలో పొందుపర్చనున్నారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ నమోదు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ హైకోర్టు జడ్జికి వీటి పనితీరు గూర్చి వివరించారు. అనంతరం న్యాయమూర్తులతో నిర్వహించిన జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ కు హాజరైన హైకోర్టు జడ్జి సాయంత్రం హైదరాబాద్ కు తిరిగి వెళ్లారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గం ,అదనపు జిల్లా న్యాయమూర్తులు, సబ్ జడ్జి, మేజిస్ట్రేట్స్ , జిల్లా కోర్టు పాలనాధికారి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి ::

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 14: సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించా లని, అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ఆవరణలో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికీ ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల పై ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు విధిగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పోలీస్ గౌరవ వందన కార్యక్రమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకా విష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులు, సిబ్బంది అంతా తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కె. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సస్పెన్షన్



వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ %బా%. రాజేంద్రప్రసాద్ పిసి నెంబర్ 2456 పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.రాజేంద్రప్రసాద్ పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా, యస్.పి. ఉత్తర్వుల మేరకు వనపర్తి పట్టణం నందు ట్రాఫిక్ విధుల గురించి వెళ్లాలని పెబ్బేరు ఎస్సై రాజేంద్రప్రసాద్ కు తెలిపారు. అతను ట్రాఫిక్ డ్యూటీ కి వెళ్ళను అని ఎస్సై దగ్గర గొడవ పెట్టుకొని, యస్. ఐ. వ్యక్తిగత లాప్ టాప్ పగలకొట్టడం జరిగింది. ఇట్టి విషయమును ఎస్సై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తకోట సీఐ ఈ వ్యవహారంపై విచారణ జరిపి, జిల్లా ఎస్పీ కి నివేదిక పంపనైనది కొత్తకోట సీఐ నివేదిక పై జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయడం జరిగినది. విదులపట్ల ఎవరైనా అలసత్వం ప్రవర్తిస్తే డిపార్ట్మెంట్ పరంగా చర్యలు తీసుకొన బడతాయని హెచ్చరించారు.

# విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి



వ్యవసాయ మార్కెట్లో ని వినాయక విగ్రహం వద్ద అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ మాడుగుల నవీన్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ నందు 12వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అన్నదానం దాతలు పైడిమర్రి రమేష్, సువర్ణ , కక్కిరేణి శ్రీనివాస్, మాడుగుల ప్రవీణ్ కుమార్, సతీష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 12 సంవత్సరాలుగా దేదీప్యమానంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు, మహా జ్యోతి ప్రజ్వలన కూడా నిర్వహించినట్లు తెలిపారు. అన్నదాన మహాదానమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బి, శ్రీశైలం, బి, శరత్, బి, నాగరాజు, వి, సురేష్, పి, శ్రీనివాస్, జి, రామారావు, అయ్యప్ప, శ్రవణ్, రవికుమార్, ఎం, సౌదయ్య, నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సిహెచ్, వెంకన్న, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ కాలనీలో అన్నప్రసాదాల పంపిణీ



ప్రజా గొంతుకొ న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేలమ్మ నాగవరం గ్రామంలో మార్కండేయ కాలనీలో మార్కండేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో బొడిగె మల్లేశం ఆదిమూలం చంద్రయ్య రావిరాల అంజయ్య సోమ సంగమేష్ పొట్టబత్తినిజగదీష్ రావిరాల లింగస్వామి కొంగరి సత్యం పులిపాక మాధవరావు సోమ నారాయణ గడ్డం గణేష్ ఆదిమల శివ పున్న యాదగిరి బాల వెంకటేశం చెరుపల్లి చంద్రమౌళి ఆదిమూలంసాయి దాకోజివెంకటేష్ బొడిగ సాయి రావిరాల సంపత్ బొడుగ నిఖిల్ మాచర్ల రవి

# నిర్బంధ పాలనుకు నిదర్శనమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

గృహనిర్బంధం అనేది హేమమైన చర్య
రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,
పెద్దపెల్లి నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి ఉష
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :



నిర్బంధ పాలనకు నిదర్శనం గా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రులు గ్రామాల్లో తిరగాలంటే భయమేసి ముందస్తు హౌస్ భారత రాష్ట్ర సమితి నేతలను ముందస్తు అరెస్టులను చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి నియోజకవర్గట బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషఅన్నారు. పెద్దపెల్లి పట్టణ కేంద్రంలోదాసరి ఉష నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అత్యంత దౌర్భాగ్యంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొమ్ములు తిరిగిన నాయకులు సైతం పెద్దపల్లి నియోజకవర్గంలోని తిరగాలంటే భయం వేసి ఒక ఆడబిడ్డను హౌస్ అరెస్ట్ చేయడం అనేదికాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అసమర్థ పాలనకు నిదర్శనం అని అన్నారు. ఒక ఎస్సి నియోజకవర్గంలో గెలిచిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఎంతమందికి రుణాలు మంజూరుచేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ఈ అసమర్థుల పాలనలో విద్యావ్యవస్థ విచ్ఛిన్నమైందని కాంగ్రెస్ నాయకుల పైమండిపడ్డారు. దాసరి ఉష మాట్లాడుతూ.... నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల పాలన మాటలకు ఎక్కువ చేతలకు తక్కువగా కొనసాగుతుందని ఒక ఆడబిడ్డ అయినా నన్నుహౌస్ అరెస్ట్ చేయడమే దీనికి నిదర్శనం అని అన్నారు. భారత రాష్ట్ర సమితి నుండి మేము కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామని, వారి పర్యటనలకు ఆటంకం కలిగిస్తామని ఎలాంటి హెచ్చరికలు చేయకుండానేఇలా అరెస్టు చేయడం ఏంటి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను నేడు ఎండ కడతామనే ముఖ్య ఉద్దేశంతోనే ఇలా హౌస్ అరెస్టులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకుల నీడను చూస్తే భయపడే రోజులు వస్తాయని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియమాలకు కట్టుబడి జీవితంగడపాలి

జెఐహెచ్ రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్
ప్రజా గొంతుక సెప్టెంబర్ 14 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధినిధి



అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో జమాతె ఇస్లామీహింద్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్ శనివారం నాడు మండల పరిధిలోని జగన్నాథపురం లో జరిగిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.మానవజీవితం సుఖ శాంతులతో సాగాలంటే మనిషి దైవం నిర్దేశించిన కట్టుబాట్లు,నియమాలను అనుసరించాలేని,నేటి సమాజంలో చాలామంది విలువల్ని విస్మరించి ఇష్టానుసారం జీవించడంవల్లనే అనేక దుర్మార్గాలు చోటుచేసుకుంటున్నాయన్నారు.సృష్టిలో ప్రతిజీవీ తనకు నిర్దేశించబడిన నియమానుసారం మనుగడ సాగిస్తూప్రశాంతంగా జీవిస్తుంటే,ఒక్క మానవుడే కట్టుబాట్లు,నియమాలను త్రోసిరాజని ఇష్టానుసారం జీవితం గడుపుతూ,అశాంతికి లోనవుతున్నాడన్నారు.ప్రతి ఒక్కరూ నేను,నాకుటుంబం అని మాత్రమే ఆలోచిస్తున్నారుతప్ప,నాసోదరుడు..నా ఇరుగు పొరుగు పరిస్థితులేమిటి..సమాజం పట్ల మనబాధ్యత ఏమిటి అని ఆలోచించడంలేదన్నారు.ఇటీవలి భారీ వర్షాలకారణంగా వరదలకు అనేక కుటుంబాలు అతలాకుతలమయ్యాయని,అలాంటి వారికి సహాయం అందించడం మన బాధ్యత అన్నారు.జెఐహెచ్ తన శక్తిమేర సహాయక పనుల్లో నిమగ్నమై ఉందన్నారు.నేటిఆధునిక జీవనవిధానం మనిషిని ఒక యంత్రంగా మార్చివేసిందని,తనేమిటోతన పనేమిటో అన్నట్లు ప్రాపంచికవ్యామోహంలో కూరుకుపోయి,పక్కమనిషిని గురించి పట్టించుకునే తీరిక,ఓపిక లేకుండా పోయిందని వాపోయారు.ఒక్కోసారి అనుకోకుండా ఆపదలొచ్చి గుణపాఠాలు చెబుతున్నప్పటికీ,చాలామంది గ్రహించే పరిస్థితిలో లేరన్నారు.జీవితంలో శాంతి,శుభం కావాలంటే,ప్రకృతిని ప్రేమించాలని,ప్రేమ,దయ,కరుణ,పరోపకారం లాంటి సుగుణాలను అలవరచుకోవాలని సూచించారు.యండి ఉస్మాన్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు ఫారూఖ్ యజ్దానీ,సహాయ కార్యదర్శి తాజుద్దీన్,మహిళా అధ్యక్షురాలు పర్వీన్ ముస్తఫా,జరీనా,ఫర్హానా,తస్లీం,రహిమున్నిసా,మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బార్,షరీఫ్,ముజఫ్ఫర్,ముర్తుజా,షబ్బీర్,జాఫర్,జమీర్,సుభానీ, వాజిద్,జమాల్,యాఖుబ్,బషీర్,జలీల్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కటిక్ సమాజం ఆరాధ్య దైవం శ్రీశ్రీ దుర్భల్ నాథ్ మహరాజ్ 163వ జయంతి

న్యూ ఢిల్లీలో జరిగిన శోభయాత్రలో పాల్గొన్న అఖిల భారత కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- 1008వ సంత్ హిందూ ధర్మోద్ధరణకు ఉద్భవించిన కటిక్ సమాజం ఆరాధ్య దైవం శ్రీశ్రీ దుర్భల్ నాథ్ మహరాజ్ 163వ జయంతి సందర్భంగా న్యూ ఢిల్లీలో జరిగిన శోభయాత్రలో సౌత్ ఇండియా కటిక్ సంఘం తరపున పాల్గొనడం జరిగిందని అఖిల భారత కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ అన్నారు. వేలాదిమంది,స్వామిజీలు, అలంకరించిన రథాలతో ఈ శోభయాత్ర ఢిల్లీలో రామ్ లీలా మైదానం నుండి పుర వీధుల గుండా సాగిందని సౌత్ ఇండియా కటిక్ సంఘం కోశాధికారి అఖిల భారత కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా కటిక్ సంఘం అధ్యక్షుడు డబ్బికార్ శ్రీనివాస్, అడ్వైజర్ భాగ్యలక్ష్మి, ఉలుకుందకర్ మురళీధర్, కార్యదర్శి హాదేకార్ రాఘవేందర్,శ్యామల బాయి,రాజేశ్వరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ నేతలు సౌత్ ఇండియా కటిక్ సంఘం నాయకులకు తలపాగలు చుట్టి సత్కరించారు. ఈ సందర్భంగా డబ్బికార్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీ దుర్భల్ మహరాజ్ సేవలు కొనియాడారు. వారు చూపిన బాటలో అందరూ పయనించాలని కోరారు.

# ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శనివారం రోజున 15-09-2024 మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు.

1.ఉదయం 9:30 గంటలకు బాలపూర్ వినాయకుణ్ణి దర్శించుకుంటారు

2.ఉదయం 11:00 భువనగిరి మండలం బొమ్మయిపల్లి లో జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మలో పాల్గొని కుటుంబ సభ్యుల్ని పరామర్శిస్తారు..

3.మధ్యాహ్నం 1:00 కి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం, మడుపల్లి గ్రామంలో జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు. 4.సాయంత్రం 5:00 గంటలకు చండూరు మండలం ఇడికుడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి లక్ష్మణ్ తల్లి గారి దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యుల్ని పరామర్శిస్తారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆయన ఆలోచనలే భవిష్యత్ మార్గాలకు పునాదులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించిన సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుపెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన కోలాటం ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్ నాగరాజు కోటి శ్యాము మండల నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ భాను ప్రకాష్ రెడ్డి కంచరపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం దిష్టి బొమ్మ దహనం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా భారత రాష్ట్ర సమితి నాయకురాలు దాసరి ఉషని పోలీస్ అధికారులు అక్రమంగా హౌస్ హోరెస్ట్ చేయడం జరిగింది. అందుకే బి ఆర్ ఎస్ కార్యకర్తలు నిరసన గా పెద్దపల్లి నియోజకవర్గం లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది అసలు ఏం అవుతుంది ఈ బంగారు తెలంగాణ ను బందీఖానా తెలంగాణ చేసారు ఆవేదన వ్యక్తం చేస్తూ. ఈ కార్యక్రమం లో బండ నిఖిల్ యాదవ్ , పల్లె రాకేష్, బీరం రవి, కన్నం శ్రావణ్, గాజుల రమేష్, కొల్లూరి నర్సయ్య, మహేష్, సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డితో సారీ చెప్పించే బాధ్యత కేటీఆర్‌దే

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌దే అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. మహిళలను కించపరిచిన కౌశిక్ రెడ్డి ఇంటికి కేటీఆర్ ఏ మొహం పెట్టుకొని వెళ్లారని మండిపడ్డారు. అభినందించడానికి వెళ్లారా? అని అడిగారు. వెంటనే కౌశిక్ రెడ్డితో కేటీఆర్ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. అసలు పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని సీరియస్ అయ్యారు. సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్‌ను విమర్శిస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందని అనేకమంది నిరాశ్రయులు అయ్యారని.. అలాంటి వరద బాధితులను పరామర్శించని కేటీఆర్.. కౌశిక్‌ను రెడ్డిని పరామర్శించేందుకు వెళ్లారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతల అరాచకాలను సాగనివ్వబోమని అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే తాట తీస్తామని అన్నారు.

# హిందూ ఐక్యవేదిక నాయకులని ముందస్తుగా అక్రమ అరెస్టులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపెల్లి పట్టణంలో పిల్లల వైద్యుడు కొక్కుల రాజేష్ పై జరిగిన హత్యాయత్నం నిరసనగా హిందూ ఐక్యవేదిక పెద్దపెల్లి ఆధ్వర్యంలో పెద్దపెల్లి పట్టణ బంధు పిలుపుకి పిలుపునివ్వగా పోలీసులు హిందూ ఐక్యవేదిక నాయకులని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, శాంతియుతంగా నిర్వహించదలచిన బందును అడ్డుకొని మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం పోలీసుల హేయమైన ఈ చర్యను తీవ్రంగా ఖండించడం జరిగింది. అలాగే డాక్టర్ పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని, అలాగే హత్యయత్నంతో పాటు ఆసుపత్రి ధ్వంసంకి పాల్పడిన అతని అతనికి సహకరించిన సుమారు వందమంది పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు హిందూ ఐక్యవేదిక నాయకులు ఉన్నారు శిలారపు పర్వతాలు,పోల్సాని సంపత్ రావు,కావేటి రాజగోపాల్, రాజం మహంత కృష్ణ,ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉయ్యానకార్ సాయికుమార్,ఈర్ల శంకర్,బూతగడ్డ రాజ్ కుమార్,గుడ్ల సతీష్,గాడాసి సతీష్,పెర్క సాగర్,ఆవుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి.

నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే సత్యనారాయణ
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి ఆహారం తీసుకుని పడుకున్న తర్వాత నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతి చెందాడని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యు లు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. సమ్మిరెడ్డి మరణ వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గం లో సమ్మిరెడ్డికి ఎనలేని గుర్తింపు కలిగిన నేతగా పేరుంది .సమ్మిరెడ్డి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం మధ్యాహ్నం సమ్మిరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం బీసీ శాఖ మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,డిసిసి అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో సమ్మిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సమ్మిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అంతకుముందు రాజకీయ పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నేతలు సమ్మిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు .సమ్మిరెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున వెలువడిన కాంగ్రెస్ వాయిస్ పత్రికకు సంపాదకులుగా పనిచేశారు .అలాగే నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి ,దివంగత కాంగ్రెస్ నేత ఎం సత్యనారాయణ రావుకు అనుచరునుగా గుర్తింపు పొందిన సమ్మిరెడ్డి లేని లోటును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

## ధీరజ్ ప్రొడక్షన్ సమర్పించు దిల్ రెడ్డి మూవీ

వనపర్తి లో అన్నదాన కార్యక్రమం చేపట్టిన మూవీ టీం
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి హనుమాన్ టెక్నీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది హీరో అంజన్ కస్తూరి అమ్మ రామారాజుపల్స రమేష్ గౌడ్ బండారి కృష్ణ పూరి సురేష్ శెట్టి శ్రీకర్ చందు దిలీప్ వినయ్ అభి మూవీ ఆర్టిస్టులు అశోక్ కుమార్ రెడ్డి ఏకాంబరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు నటుడు పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ త్వరలోనే వనపర్తి పట్టణంలో మూవీ షూటింగు ప్రారంభిస్తున్నామని వనపర్తి పట్టణవాసులకు కూడా ఈ మూవీలో అవకాశం కల్పిస్తున్నట్లు నిర్మాత మరియు దర్శకత్వం అమ్మ రామరాజు తెలిపారు

## సెంటిలియన్ నెట్వర్క్ ప్రైవేట్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభించిన...

ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




మంథని నియోజకవర్గంలోని చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంథని పట్టణంలో గోదావరిఖని రోడ్డుకు గల గిట్లస్ హబ్ వద్ద శనివారం హైదరాబాద్ కు చెందిన సెంట్ లేయన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని మారుమూల ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమని రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు రానున్నాయని వాటితో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని నిరుద్యోగుల బాధలు తొలగుతాయని వారన్నారు.

మరి కొన్ని రోజులలో స్కిల్ యూనివర్సిటీని మన ప్రాంతంలో స్థాపించి విద్యార్థులకు కోచింగ్ ఇప్పిచ్చి పూర్తి అవగాహన కల్పిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

## ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాల వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క అన్న సంతార్పణ దాతలు దాచేపల్లి మనోహర్ గుప్తా సునీత దంపతులు. అన్నప్రసాద కార్యక్రమంలో ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి బూడిద దేవేందర్ రెడ్డి సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్త పన్నాల రాజు రెడ్డి అత్తాపురం వెంకటరెడ్డి ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఊదరి రమేష్ ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి శ్రీనివాస్ కోశాధికారి అంకురి బాబు శంకర్ సంస్కృతి కార్యదర్శి కుంటి రాజు బొమ్మలింగస్వామి చీమ కండ్ల మైసయ్య బొమ్మ భిక్షం లింగస్వామి బొమ్మ మల్లేష్ వద్దేపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన-

రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీ లోని సిఎస్ కె విల్లాస్ రాళ్లగూడ గణేష్ నిమర్జనం లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం,వినాయక మండపం వద్ద భక్తులకు హాజరై మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు వారిని ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలుచేయటం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,వద్దమ్నో నరేష్, కుక్కలాల కన్నా రాజు మేనేజర్ ప్రవీంకుమార్, శ్రీనివాస్ ఆచారి,వినయ్, పవన్కళ్యాణ్, మహేష్, హరీష్ సందీప్, నందు, బంటీ, సాయి కీర్తి,తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కి ఎస్ ఎఫ్ ఐ నివాళి

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//షేక్ షాకిర్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల గిరి మండల కేంద్రం జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల లో, మాజీ ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు సీతారామ్ ఏచూరికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్ కోరే రమేష్ ,మాట్లాడుతూలి ఉద్యమాల గడ్డ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సర్ ఇందిరాగాంధీ ని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతారాం ఏచూరి అనీ కొనియాడారు.ఏచూరి మరణం విద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు.అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాలి అని అన్నారు.ఆయన పోరాటపట్టి మనం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ విద్యార్థులకు సూచించారు.జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ లో గోల్డ్ మెడల్ సంపాదించి అమర్త్యసేన్ శిష్యుడిగా అంచేలు అంచెలు ఎదిగి ఈ దేశానికి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడుగా ఎదిగారని అతని మరణం కమ్యూనిస్టు ఉద్యమనికి తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమం లో షేక్ జానీ, గోపి, బ్రమ్మి, నవీన్ రెడ్డి గౌతమ్, సిరి, మనీషా రోజా సరిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి అండతో వసూళ్ళకు పాల్పడుతున్న జయదేవ్ ను విధుల నుండి తొలగించాలి:: యుయస్పీసి ములుగు జిల్లా కమిటీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు మెమోరాండం సమర్పణ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 14: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు , పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క గారిని కలిసి ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల్లో జిల్లా విద్యా శాఖాధికారి చేసిన అక్రమాలకు సంబంధించిన మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా యుయస్పీసి రాష్ట్ర బాధ్యులు చాపబాబు మంత్రి సీతక్క గారికి, జిల్లా విద్యాశాఖాధికారి చేస్తున్న అవినీతి అక్రమాలను కూలంకషంగా వివరించారు. ఏ.సి.జి.ఇ , సైన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అప్పని జయదేవ్ ఉపాధ్యాయుడనే విషయము మరిచి దళారి పాత్ర పోషిస్తూ, ఉపాధ్యాయుల నుండి అక్రమ వసూళ్లు కు పాల్పడుతున్నాడని , పరీక్షల్లో మాస్ కాపిని ప్రోత్సాహించి, విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేయించారని,పరీక్షల నిధులు దుర్వినియోగం చేశారని, ఇతనిని విధుల నుండి తొలగించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి తెలియజేశారు. విద్యాశాఖాధికారి అండతో ఉపాధ్యాయుల అవసరాలను ఆసరా చేసుకొని డబ్బులు గుంజుతున్నారని, ఇలాంటి వ్యక్తి వల్ల జిల్లావిద్యారంగ ప్రతిష్ట మసక బారుతుందని వివరించారు.అలాగే క్వాలిటీ కో ఆర్డినేటర్ గా మల్లారెడ్డి గారి అక్రమ నియామకాన్ని రద్దుచేసి సీనియర్లుకు అవకాశం కల్పించాలని తెల్పడం జరిగింది.బదిలీలు పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయని వీటిని సరిచేసి సీనియర్లుకు న్యాయం చేయాలని మంత్రిగారికి తెలియజేయడం జరిగింది. ఏండ్ల తరబడి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరీక్షల విభాగం లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారు పనిచేస్తున్న పాఠశాలలకు పంపాలని సమగ్ర శిక్ష లో కో ఆర్డినేటర్స్ గా పనిచేస్తున్న వారి కాలపరిమితి ముగిసినందున వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు వాసుదేవ రెడ్డి,గన్ రెడ్డి ఆదిరెడ్డి, హట్కర్ సమ్మయ్య, రేగా నరేంద్ర కుమార్,జక్కుల వేంకట స్వామి, మంకిడి రవి, లక్ష్మయ్య పాపారావు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు-నగదు స్వాధీనం!!

వనపర్తి సిఐ వెల్లడి!!
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని రేవల్లి మండలం కొంకల పల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తమ ఇంటికి తాళాలు వేసి చారకొండ మల్లన్న గుడికి వెళ్లిన సందర్భంలో ఇల్లు తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 30 వేల రూపాయలను దోపిడీ చేసిన సంఘటనలో నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రేవల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండూరు రాము తెలిపారు, శనివారం వనపర్తి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు, నాగపూర్ గ్రామానికి చెందిన కుడికిల్ల వెంకటేష్ అనే వ్యక్తి కొంకలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఘటన పైన రేవల్లి పోలీస్ స్టేషన్లో బాధితుడు బోయ వెంకటేష్ ఫిర్యాదు చేశారని ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్న సందర్భంలో నేరస్థుడు కుడికిల్ల మల్లేష్ కొంకలపల్లి బస్టాండ్ లో ఉన్న సీసీ కెమెరాలను బండరాయిపాకుల బస్టాండ్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా అనుమానస్పదంగా కనిపించడంతో అతని గుర్తించి అరెస్టు చేసి విచారించగా నేరని ఒప్పుకున్నాడని సీఐ నాగభూషణరావు, ఎస్సై కొండూరు రాము తెలిపారు, ఈ కేసులో నేరస్తుడుగా ఉన్న కుడికిల్ల మల్లేష్ గతంలో కూడా 2019 సంవత్సరంలో అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడినట్లు జైలు శిక్ష అనుభవించి వచ్చాడని సిఐ తెలిపారు, ఒక నెల రోజుల క్రితం శానాయిపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 70 వేల రూపాయలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని ఇట్టి కేసుల్లో నేరస్తుని దగ్గర 23,500 రూపాయలు శానాయిపల్లి దొంగతనం కేసులో 20వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ నాగభూషణరావు , రేవల్లి ఎస్ఐ కొండూరు రాము తెలిపారు, దొంగతనాలకు పాల్పడిన కేసును చేదించిన సీఐ నాగభూషణం రావును, రేవల్లి ఎస్ఐ కొండూరు రామును జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఏ ఎస్ పి రామ్ దాస్ తేజావత్ అభినందిస్తూ త్వరలో రివార్డు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు, ముఖ్యంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దొంగతనాలు ,దోపిడీలు, హత్యలు అత్యాచారాలు, అరికట్టడానికి ఎంతో సులభంగా ఉంటుందని ఈ విషయాన్ని గ్రామాలలోని రాజకీయ పార్టీల నాయకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని శాంతిభద్రతలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

# నిమ్స్‌లో(నిజాంఆసుపత్రి) లో ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు...

నిమ్స్,ఆసుపత్రిసంచాలకులు బీరప్ప.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



గుండెసంబంధితవ్యాధులతో బాధపడేవారికి హైదరాబాద్‌లోని నిమ్స్ (నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఆస్పత్రివైద్యులుశుభవార్త చెప్పారు.ఈ మధ్యకాలంలోచాలా మంది గుండెసంబంధిత వ్యాధులతో,బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల వలనవైద్యానికినోచుకోక,ఇబ్బందులుపడుతున్న తరుణంలోఅందులో కొందరికివైద్యంచేయించుకునేస్థోమతఉంటుంది,మరికొందరికిఉండకపోవచ్చు. అటువంటి రోగులు కేవలంమందుల మీదకాలంవెల్లదీస్తుంటారు. అటువంటి వారిని దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా గుండె శస్త్రచికిత్సలుచేయడానికి నిమ్స్ వైద్యులు ముందుకువచ్చారు.నగరంలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో సెప్టెంబర్ 22 నుండి 28.2024 వరకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలు యూకే వైద్యుల బృందం ఆధ్వర్యంలోనిర్వహించనున్నట్లు నిజాం ఆసుపత్రి సంచాలకులు బీరప్పతెలియజేశారు.

ప్రతిఏడాది విదేశాలకు చెందినకొందరువైద్యులు ఇలా ఉచితంగా వైద్యం, శస్త్రచికిత్సలుచేసేందుకుముందుకువస్తుంటారు. ఈ క్రమంలోనే గుండెకు రంధ్రం, ఇతర హార్ట్ సమస్యలతో బాధపడుతున్న వాళ్లకు వైద్యసేవలుఅందించనున్నట్లు నిమ్స్ ఆస్పత్రి మేనేజ్,మెంట్,ప్రకటించింది. వివరాలకు నిమ్స్‌లోని కార్డియో థొరాసిక్ వైద్యులను సంప్రదించాలని నిమ్స్ సంచాలకులు బీరప్ప వెల్లడించారు.

# ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి.

యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



కాల్వ శ్రీరాంపూర్ మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినిలను వేధించిన ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని యు ఎస్ ఎఫ్ ఐపెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే కామంతో కళ్ళు మూసుకపోయి విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించడం వలనసమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా విద్యార్థి సంఘుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# అభయ హస్తం గ్యాస్ సిలిండర్

## 500 రూపాయల కార్డుల పంపిణీ

**ప్రజా గొంతుక న్యూస్/బచ్చన్నపేట మండలం**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ హామీల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి ఆధ్వర్యంలో ఎంపీడీవో మల్లికార్జున్ చేతుల మీదుగా మహిళలకు అందించడం జరిగింది . ఈ సందర్భంగా మరియు గ్రామ సెక్రెటరీ నరసింహా చారి మరియు మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్య ,చెరుకూరి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, దాచేపల్లి రాజయ్య ,దేవరకొండ రమేష్, సూత్రం రమేష్ , ఈదులకంటి వెంకటరెడ్డి ,గుర్రపు బాలరాజు, కిష్టయ్య, డీలర్లు జిల్లా బుచ్చయ్య, కొత్తపల్లి రాజమౌళి ,పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట దావఖాన పై దృష్టి పెట్టాలి

**సిపిఎం బృందం సందర్శన**

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావకానలో అనేక సమస్యలతో ఉందని ప్రజలకు అందని ద్రాక్షగా వైద్యం ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు అన్నారు. శనివారం రోజున సిపిఎం మండల కమిటీ బృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి దవఖానలో చికిత్స పొందుతున్న పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే పదోన్నతి పొందిన ఆసుపత్రిగా కాగితాలలో ఉన్నది తప్ప కనీస సౌకర్యాలు అందక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సిబ్బంది లేక డాక్టర్లు లేకపోవడం వలన సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. హాస్పిటల్లో ఉన్న సీసీ కెమెరాలు ఏ ఒక్కటి కూడా పనిలో లేవన్నారు. రాత్రి సమయంలో డ్యూటీ డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డాక్టర్లను నియమించి రాత్రి సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు పరీక్షలు చేయడానికి సరిపడా పరికరాలు లేకపోవడం వలన ఏ ఒక్క టెస్టు ఇక్కడ జరగడం లేదు అన్నారు. బయోమెట్రిక్ సిస్టం వచ్చి నెలలు గడుస్తున్నా పనిచేయకపోవడం వలన వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. వెంటనే బయోమెట్రిక్ సిస్టమును ఉద్యోగులు, సిబ్బంది ఉపయోగించి సమయపాలన పాటించాలని వారు కోరారు. కనీసం ఉద్యోగుల వివరాలతో కూడిన పట్టికను ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే ప్రభుత్వ సంబంధిత అధికారులు బచ్చన్నపేట దావఖాన పై దృష్టి పెట్టి నిధులు కేటాయించి సరైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్యం బచ్చన్నపేట ప్రజలకు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ భైరగొని బలరాం అన్నెబొయిన రాజు తాడెం రాములు. గంగరబోయిన సమ్మయ్య బోదాస్ సుధాకర్ గుండె రవి నరసింహస్వామి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపులుగా విడదీయడం మానుకోవాలి:: టీఎం అండ్ హెచ్ ఓ సి ఇ టి యు అధ్యక్షుడు గాదె రమేష్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 14: ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు, రెండు నెలల నుండి జీతాలు రావడం లేదనడం సరికాదని, రాకపోవడానికి అసలు కారణాలు తెలుసుకోవాలని కొన్ని దిన పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా అసలు నిజాలు పక్కదారి పట్టే అవకాశం ఉందని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ గాదే రమేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి జీతాలు చెల్లించకపోవాడానికి కారణం, సదరు కాంట్రాక్టర్ నుండి ఎలాంటి బడ్జెట్ విడుదల కాకపోవడం అని ఆయన అన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీష్ శానిటేషన్ సిబ్బంది జీతాలు రాకుండా ఇబ్బంది పడవద్దని, తమ కంట్రిబ్యూషన్ అమౌంట్ నుండి మూడు నెలలు కార్మికులకు జీతాలు డి సి హెచ్ ఎస్ చొరవతో జూన్ వరకు సాలరీ అందించి, అండగా నిలుస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజ్ ఏర్పడినందున శానిటేషన్ సిబ్బందికి జీతాలు రావడంలో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ యూనియన్ నాయకులం అందరం కలిసి సూపరిండెంట్ కు విన్నవించడం ద్వారా సానుకూలంగా స్పందించారని అన్నారు. సాలరీ విషయాన్ని కమిషనర్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మా యూనియన్ ఎదుగు దలను ఓర్వలేక కొంత మంది మా మధ్యలో తగాదాలు సృష్టించి, గ్రూపులుగా విడదీసే ప్రయత్నాలు చేయడం సరి కాదని అన్నారు.ఇప్పటికైనా నిజానిజాలు తెల్సుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇంతవరకు బడ్జెట్ రిలీజ్ కాలేదని తెలిపారు. ఇలాంటి సత్య ప్రచారాలను తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ట్రేడ్ యూనియన్ నాయకులు తరపున ఖండిస్తు న్నామని గాదే రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎం డి ఫజల్ యూనియన్ నాయకులు వేణు, రమేష్ వెంకటేశ్వర్లు విజయ్, రవి, కృష్ణ, సర్దార్, తిరుపతి, బాలు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**ప్రజా గొంతుక జనగామ**



జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండప గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.కాలనీ అంత ఏకమై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు.శివ లింగం,ఓం,స్వస్తిక్ ఆకారంలో పూలతో,ప్రతిమలతో అలకరించి కాలనీ వాసులు దీపాలు వెలిగించి దీపారాధన చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో విశేష పూజ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గణనాథుడికి ఘనమైన పూజలు





## అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సందీప్

**ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం**



గణనాథుడి కృప బచ్చన్నపేట మండలం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆ గణనాథుడిని వేడుకుంటున్నామని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్ అన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ గుడి వద్ద విఘ్నేశ్వరుడికి జిల్లా రాజేశ్వర్ అనంతలక్ష్మి, జిల్లా సందీప్ రాజలక్ష్మి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు . అనంతరం గోపాల్ నగర్ గ్రామంలో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాల్ నగర్ ముదిరాజ్ వినాయక కమిటీ సభ్యులు కండువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజకార్యక్రమాలను, నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అలాగే ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బొజ్జగణపయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల కిష్టయ్య, పిట్టల రాములు, వద్ది ఎల్లయ్య, పేరాబోయిన పరశురాములు, గంగరబోయిన ఐలయ్య, బాలు, ఎద్దు రమేష్, నీల కర్ణాకర్, హరికృష్ణ, యాకం రెడ్డి, పేరబోయిన కరుణాకర్, గంగరబోయినరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకుంటా సహాయం అందిస్తా

**కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



నిరుపేద కుటుంబాలను ఆదుకొని సహాయం అందిస్తా అనికాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ అన్నారు బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పడిగం ఆగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా శ్రీ పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది వీరి వెంట కోక్కల కొండ బాబు, బుడిగే రామచంద్రం, దొమ్మాట వెంకటేశం, నీల పాపయ్య ,మామిడి ఐలయ్య, నరసింగ బాలయ్య ,రేణిగుంట సత్యనారాయణ, శ్రీపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు.

**జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.**

**ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**



ఈనెల16న సోమవారం మిలాద్-ఉన్-నబిపండుగ సందర్భంగాప్రభుత్వం సెలవుదినంగాప్రకటించినందున ప్రజావాణి కార్యక్రమంనిర్వహించబడదని జిల్లా కలెక్టర్ బీఎంసంతోష్,శనివారం ఒకప్రకటనలోతెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం రోజుకలెక్టర్,కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పడకూడదని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ తెలిపారు